## మన బడి... మన నీరు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల

**జిల్లా కలెక్టర్‌తో కలిసి విద్యార్థుల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్ నవంబర్ 13 (ప్రజాజ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ మండల కేంద్రంలోగల జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాల ఆశ్రమ ఉన్నత పాఠశాలల్లో మనబడి మన నీరు కార్యక్రమాన్ని డి ఆర్ డి ఎ పీడీ రాథోడ్ రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిల్లా కలెక్టర్ రాజర్శి షా, ఐటీడీఏ పీవో యువరాజ్ మర్మట్ హాజరయ్యారు ముఖ్య అతిథులను ఉట్నూర్ విశ్రాంతి భవనం మీదుగా సుమారు 150మంది పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీగా పాఠశాలకు చేరుకున్నారు. జడ్పీ బాలిక ఉన్నత పాఠశాల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మనబడి మన నీరు కార్యక్రమంలో భాగంగా మొదటగా నూతన ఇంకుడు గుంతల నిర్మాణం కోసం భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే బొజ్జు మాట్లాడుతూ... మన ఆదిలాబాద్ జిల్లాలో రాష్ట్రం లోనే ఎక్కువ వర్షలు పడతాయి, కాబట్టి వర్షపు నీటిని వృధా చేయకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఇంటిలో ఇంకుడు గుంత నిర్మించాలనిఅన్నారు



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
# ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం 14-11-2025 | పేజీలు: 10



# ఊపందుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- నిబంధనల సడలింపుతో ఉత్సాహం
- జీ+1 నిర్మాణాలకు అనుమతి
- లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

9లో

**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని పేదలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కాగజ్‌నగర్ పట్టణంలో ఊపందుకున్నాయి. సుమారు 80 శాతం ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో కొనసాగుతోందని అధికారులు ప్రకటించారు. ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేయగా, జిల్లాలో 1,625 మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయి. కాగజ్‌నగర్ పట్టణంలో 500 ఇళ్లగానూ సుమారు 387 ఇళ్లు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. 310 ఇళ్లు బేస్‌మెంట్ లెవల్ పూర్తి కాగా, మరో 111 ఇళ్లు గోడలు పూర్తి కావస్తున్నాయి. వివిధ దశల్లో ఉన్న వాటికి బిల్లుల చెల్లింపుల్లో కూడా జాప్యం రాకుండా డబ్బులు బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుండడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.**



# వణికిస్తున్న చలి..

సిర్పూర్‌లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు..

9లో

## నీటి ప్రతి బిందువు అమూల్యం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 13, (ప్రజా జ్యోతి):** నీటి ప్రతి బిందువు అమూల్య మని, ప్రజల భాగస్వామ్యంతో నేస్థిరమైన నీటి వనరుల సంర క్షణ సాధ్యమని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నా రు. ఉట్నూర్ మండల కేంద్రం లోని గిరిజన ఆశ్రమ పాఠశా లలో గురువారం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం (జల్ సంచయ్ -జన్ భాగీదారీ) అమలులో భాగంగా నిర్వహించిన మన బడి-మన నీరు" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఖానాపూర్ శాసన స భ్యులు వెడ్మ బొజ్జు పటేల్ కలి సి ప్రారంభించారు. ఈ కార్యక్ర క్రమానికి ముందు అంబేద్కర్ కూడలి నుండి జడ్పీ ఉన్నత పాఠశాల వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్న అవ గాహన ర్యాలీని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో న్యూట్రీ గార్డెన్, ఇంకుడు గుంత, గిరిజన ఆశ్రమ పాఠశాలలో అదనపు తరగతి గది, వర్షపు నీటి నిల్వ గుంతలను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ఆరంభించారు.

# పథకాలతో పేదల అభ్యున్నతి సాధించడమే ప్రభుత్వ లక్ష్యం

✦ ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి ):** ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి పేదలకు అభ్యున్నతికి తోడ్పడటమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఖానాపూర్ కడెం దస్తురాబాద్ అధికారుల రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు పథకాలన్నీ సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ఎట్టి పరిస్థితుల్లో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని చెప్పారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించిందని అన్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ వెంటనే పూర్తి చేయాలని అన్నారు. నియోజకవర్గంలోని మండలాలలో మంజూరైన ఇండ్లు, నిర్మాణంలో ఉన్న ఇండ్లకు సంబంధించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివిధ మండలాలలో అటవీశాఖ తో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇబ్బందులు ఉన్న సమాచారాన్ని అధికారుల ద్వారా తెలుసుకున్నారు. అటవీ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. వివిధ ఇంజనీరింగ్ ఏజెన్సీల ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పనులకు సంబంధించి నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణాలకు అనుమతులు లభించి, పనులు ప్రారంభించినట్లయితే వెంటనే పనులను ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల నిర్మాణంలో అలసత్వం వహించకూడదని హెచ్చరించారు. ఆయా నిర్మాణాలకు సంబంధించి అటవీ శాఖ పరిధిలో ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని తెలిపారు. మదనపు నిధులు అవసరం ఉంటే ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేసేలా ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. సమావేశ అనంతరం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలకు సంబంధించి గోడప్రతులను కలెక్టర్, ఎమ్మెల్యే, అధికారులు ఆవిష్కరించారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డిఎఫ్ఓ నాగినిభాను, ఆర్డిఓ రత్నకళ్యాణి, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీతం లేదు.. ఊరు దూరం..ఒత్తిడి మాత్రం ఎక్కువ!"

✦ భూభారతి ఆపరేటర్ల ఆవేదన తారస్థాయి

**మంచిర్యాల రూరల్ నవంబర్ 13(ప్రజాజ్యోతి):** అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రభుత్వం చేపట్టిన బదిలీలతో భూ భారతి ఆపరేటర్ల జీవితం అస్తవ్యస్తమైపోయింది.ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి బదిలీ అయిన వారు నెలల తరబడి జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తమ సొంత ఊరును విడిచి దూర ప్రాంతాల్లో విధులు నిర్వహించాల్సి రావడంతో కుటుంబ జీవితం కూడా కుదేలవుతోంది. "కొన్ని నెలలుగా జీతం రాలేదు. గది అద్దె, ప్రయాణ ఖర్చులు, కుటుంబ ఖర్చులు అన్నీ మాపైనే భారమయ్యాయి.పై అధికారులు రోజూ ఒత్తిడి పెడుతున్నట్టు ఆరోపిస్తున్నారు. కానీ మా పరిస్థితి ఎవరూ అర్థం చేసుకోవడం లేదని వాపోతున్నారు.ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న వీరికి భద్రతా హామీ లేకపోవడం వల్ల, రోజురోజుకీ మానసిక ఒత్తిడి పెరుగుతోందని వారి సహచరులు చెబుతున్నారు. "సేవ చేయడం మా కర్తవ్యమే. కానీ "జీవనం సాగించడమే కష్టంగా మారింది" అని మరో ఆపరేటర్ కన్నీళ్లు పెట్టుకున్నారు.కొత్తగా బదిలీ అయిన ప్రాంతాల్లో వసతి కోసం తలమునకలవుతున్నారు.అక్కడి అధికారుల సహకారం అందక పనులు ప్రారంభించడంలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు అంటున్నారు. పెండింగ్ వేతనాలు వెంటనే ప్రభుత్వం విడుదల చేసి, బదిలీ అయిన వారికి వసతి, ప్రయాణ భత్యాలు కల్పించి,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు స్థిరత్వం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి అని ఆపరేటర్లు కోరుకుంటూన్నారు.

# తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెట్టాలి

✦ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్

✦ బీసీ సమాజ్ ఆధ్వర్యంలో బీసీ సమాజ్ "చాయ్ పే చర్చ"



**మంచిర్యాల ,13,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** తమిళనాడు తరహాలో రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యూల్లో పెడితేనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత ఉంటుందని బీసీ సమాజ్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ అన్నారు. బీసీ సమాజ్ మంచిర్యాల జిల్లా ఆధ్వర్యంలో మంచిర్యాలోని బాయ్స్ హై స్కూల్ మైదానంలో "చాయ్ పే చర్చ" కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీలకు రిజర్వేషన్లు అమలు కావాలంటే అన్ని పార్టీలు చిత్తశుద్ధితో పనిచేస్తేనే సాధ్యమవుతాయని అన్నారు. బీసీలకు 42 శాతం విద్య, ఉద్యోగ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇవ్వాలని లేనిపక్షంలో బీసీల నుంచి తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకోవాల్సి వస్తుందన్నారు. వివిధ కుల సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, బీసీ భావజాలాన్ని నియోజకవర్గాలకు మండలాలకు గ్రామస్థాయికి విస్తరించినప్పుడే బీసీలకు రాజ్యాధికారం సిద్ధిస్తుందని, మన ఓటు మనకే వేసుకుని బీసీలను అత్యధిక మందిని చట్టసభల్లోకి పంపేందుకు కంకణబద్ధులై పని చేయాలని సూచించారు. ఈ దీక్ష కార్యక్రమంలో కర్రే లచ్చన్న సీనియర్ అడ్వకేట్ బిసి జిల్లా నాయకులు. కరుణ శ్రీధర్ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు. రంగు రాజేశం సామాజిక న్యాయవేదిక కన్వీనర్. కనుకుంట్ల మల్లన్న బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు. కామిల్ల జయ రావు సామాజిక ఉద్యమ నాయకులు.రిటైర్డ్ ఎం ఈ ఓ దుర్గం రాజేశం గౌడ్. బీసీ సమాజ్ జిల్లా నాయకులు. వైద్య భాస్కర్. పొట్టాల మల్లేష్.ఏదునూరి రమేష్. మంచెర్ల సదానందం.వెన్నంపల్లి రవీందర్ .నులిగొండ ప్రకాష్. చల్ల విజయ్ కుమార్. తాటిపాముల సమ్మయ్య. చంద్రగిరి శంకర్. దీటి సతీష్. నీరేటి రాజన్న. రాపోలు సంతోష్. బీసీ నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకలన్ని అర్హులైన పేదలకు అందిస్తాం

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ఖానాపూర్ నవంబర్ 13 (ప్రజా జ్యోతి ) :** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందేలా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ తో కలిసి ఖానాపూర్ నియోజకవర్గానికి సంబంధించిన పాత తాలూకా ఖానాపూర్ కడెం పెంబి దస్తురాబాద్ మండలాల వివిధ అభివృద్ధి పనులు, పథకాల అమలుపై సంబంధిత అధికారులు అందరితో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అన్నిటిని అర్హులైన నిరుపేదలకు చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ, ఇండ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు మార్గ నిర్దేశం చేస్తున్నట్లు వివరించారు. వివిధ శాఖల ఇంజనీరింగ్ ఏజెన్సీల ఆధ్వర్యంలో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ ఉండాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో అలసత్వం వహిస్తే గుత్తేదారును మార్చేందుకు వెనకడుగు వేయవద్దని పేర్కొన్నారు. ప్రజలందరికీ నాణ్యమైన విద్య, వైద్యం, త్రాగునీరు, వంతెనలు, గృహాలు, విద్యుత్ అందించి, వారి జీవన ప్రమాణాలు పెంపొందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఏ కారణాల చేతనైనా అభివృద్ధి పనులు ఆగితే, వెంటనే తమ దృష్టికి తేవాలని తెలిపారు.

# 40 లక్షల చే ఖానాపూర్ తాసిల్దార్ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కలెక్టర్ అభిలాష అభినవ్

**ఖానాపూర్ నవంబర్ 13( ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ మండలంలో గత అనేక సంవత్సరాలుగా శిథిలమైన తాసిల్దార్ భవనానికి ఎట్టకేలకు గురువారం స్థానిక ఎమ్మెల్యే బొజ్జుపటేల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు 40 లక్షల నిధులు ఇప్పటికే తొలి దశ గా మంజూరయ్యాయని శిథిలమైన భవనాన్ని కూల్చివేసి వెంటనే పనులు ప్రారంభించాలని కలెక్టర్ తో పాటు ఎమ్మెల్యే బొజ్జుపటేల్ సంబంధిత అధికారులను ఆదేశించారు ప్రస్తుత నిర్వహణ కొరకు ప్రజలకు ఇబ్బందులు కలక్కుండా ఈ పరిసర ప్రాంతాల్లో గల ప్రభుత్వ భవనాల్లో కార్యాలయం నడిపించాలని జిల్లా కలెక్టర్ ఎమ్మార్వో ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు కిషోర్ కుమార్ ఫైజాన్ అహ్మద్ ఆర్డీవో రత్న కళ్యాణి ఎమ్మార్వో సుజాత రెడ్డి పంచాయతీ రాజ్ డి ఇ కమలాకర్ స్థానిక నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ పడగల భూషణ్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం మాజీ మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు దొనికని దయానంద్ నిమ్మల రమేష్ నేత శ్యామ్ జంగిల్ శంకర్ మిట్ట రవి తదితరులు పాల్గొన్నారు



# లయన్స్ ఇంటర్నేషనల్ సేవా సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 200 దేశాలకు విస్తరించింది

- ఆపదలో ఉన్న వారికి సేవలు అందిస్తున్నది
- 320%+% జిల్లా గవర్నర్ లయన్ సింహారాజు కోదండరాం

**మంచిర్యాల ,13,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** ప్రపంచ వ్యాప్తంగా 200 దేశాలకు పైగా విస్తరించి ఉన్న లయన్స్ ఇంటర్నేషనల్ సేవా సంస్థ ఆపదలో ఉన్న వారికి సేవలు అందిస్తుందని 320 జిల్లా గవర్నర్ లయన్ కోదండరాం తెలిపారు. మంచిర్యాలలో ఓవర్ బ్రిడ్జి వద్ద గల జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ భవన్(వికాస తరంగిణి భవన్)లో 320జి జిల్లా లయన్స్ నాయకులు , వికాస తరంగిణి జిల్లా నాయకుల ఆధ్వర్యంలో 320జి యల్ సిఐఫ్ జిల్లా కోఆర్డినేటర్ లయన్ ఉదారి చంద్రమోహన్ నేతృత్వంలో ఘనంగా 320%+% జిల్లా గవర్నర్ లయన్ కోదండరాం జన్మదిన వేడుకలను నిర్వహించారు . నాయకులు షాలువతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భముగా జిల్లా గవర్నర్ లయన్ సింహారాజు కోదండరాం కేక్ కటింగ్ చేస అనంతరం మాట్లాడుతూ, మంచిర్యాల ప్రాంతంలోని 10 మరియు 11 రీజియన్ లలో అన్ని లయన్స్ క్లబ్స్ చేస్తున్న సేవలను కొనియాడారు, భవిష్యత్తులో కూడా అదేవిధంగా సమస్యలతో బాధపడుతున్న వారికి భరోసా కల్పిస్తూ సమాజం మన్ననలు పొందేలా సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో




320జి జిల్లా మొదటి ఉప గవర్నర్ లయన్ మోర బద్రేశం, మాజీ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ హన్మాండ్ల రాజి రెడ్డి, జిల్లా డైబెటీస్ కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ కె. సుగుణకర్ రెడ్డి,వికాస తరంగిణి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ పిన్నమనేని హన్మంత రావు,రీజియన్ ఛైర్పర్సన్ లయన్ వి. రాజేంద్ర ప్రసాద్, జోన్ ఛైర్పర్సన్లు లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, లయన్ భీమా మల్లేష్, లయన్ శ్రీరామోజు రమేష్, లయన్ అరసవెల్లి బాలాజీ,జిల్లా నాయకులు లయన్ రామాంజనేయులు, లయన్ వినయ్ కుమార్, లయన్ సద్దనపు రాంచందర్,లయన్ రాజేశ్వర్, లయన్ కర్రే లచ్చన్న,క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, 10,11, రీజియన్ లలోని లయన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పారామెడికల్ సిబ్బందికి సిబ్బందికి ప్రమోషన్లలో పదోన్నతులు కల్పించండి

**మంచిర్యాల ,13,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** సింగరేణి పారామెడికల్ సిబ్బందికి సిబ్బందికి ప్రమోషన్లలో పదోన్నతులు కల్పించాలని కొత్తగూడెం సింగరేణి కార్పొరేట్ మెయిన్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజు కు గురువారం వినతి పత్రం సమర్పించారు. సింగరేణి యాజమాన్యం ఇటీవల స్ట్రక్చర్ కమిటీ మీటింగ్లో మెడికల్ డిపార్ట్మెంట్ క్యాడర్ నర్సింగ్ సిబ్బందికి ఆఫీసర్గా పదోన్నతులు కల్పిస్తూ “ఏ” గ్రేడ్ లో ఐదు సంవత్సరాలు విధులు నిర్వహించిన సిబ్బందికి ఎగ్జిక్యూటివ్ ప్రమోషన్ ప్రమోషన్ కల్పించినట్లు యూనియన్ యజమాన్యం ఒప్పించడం జరిగిందని, మెయిన్ హాస్పిటల్ లో పనిచేస్తున్న పారామెడికల్ సిబ్బంది క్యాడర్ అయినా ఫార్మసిస్టులు రేడియో గ్రాఫర్స్ సిటీ స్కాన్ టెక్నీషియన్లు ల్యాబ్ టెక్నీషియన్ ఫిజియోథెరపీ టెక్నీషియన్స్ డైటీషియన్ టెక్నీషియన్స్ రిఫక్షనిస్టులు లకు కూడా జేబీసీసీఐ ఒప్పందం ప్రకారం ఒప్పందం ప్రకారం నర్సింగ్ సిబ్బందితో సమానంగా ప్రమోషన్ ఇవ్వాలని పొందుపరచడం జరిగిందని, కానీ




కేవలం నర్సింగ్ సిబ్బందిని మాత్రమే ఇస్తున్నారన్నారు . మిగతా పారా మెడికల్ సిబ్బందికి కేడర్ స్కీము అన్నింటినీ ప్రమోషన్ వచ్చే విధంగా సమానంగా ప్రమోషన్ ఇప్పించాలని పారామెడికల్ సిబ్బంది కోరుతూ గుర్తింపు సంఘాన్ని, యజమాన్యానికి వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, శ్రీమతి రాధా, కృష్ణ, సల్మా, కె వి ప్రకాష్, లింగమూర్తి, చైతన్య, రాజేంద్రప్రసాద్, రామారావు, నరేష్, మోహన్ లాల్ , శ్రీమతి శ్వేత, తదితరులు సిఎంఓ కు అందజేసిన వారిలో ఉన్నారు

# బొగ్గు నాణ్యతే సింగరేణి భవిష్యత్తు మందమర్రిలో వారోత్సవాలకు శుభారంభం

**మందమర్రి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో బొగ్గు నాణ్యత వారోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. నవంబర్ 13 నుండి 19 వరకు జరగనున్న ఈ కార్యక్రమాన్ని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి సింగరేణి భవిష్యత్తుకు కీలకమని పేర్కొంటూ, ప్రస్తుత పోటీ మార్కెట్లో నిలవాలంటే బొగ్గు నాణ్యత ప్రమాణాలను మరింత పెంచాలని సూచించారు. విద్యుత్ సంస్థల పురోగతి సింగరేణి సరఫరా చేసే నాణ్యమైన బొగ్గుపైనే ఆధారపడి ఉందని తెలిపారు. నాణ్యతతో పాటు రక్షణకు ప్రాధాన్యత



ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దాగం మల్లేష్, రవి, ఆసిఫ్, ప్రదీప్, శంకర్, జీఎం కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పల్లె పల్లెనా తెలంగాణ ముదిరాజ్ ఆవిర్భావ దినోత్సవం

**సారంగాపూర్,నవంబర్ 13, ప్రజా జ్యోతి :** మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ ఆదేశాల మేరకు నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం 11వ వార్షికోత్సవం ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామంలో ముదిరాజుల జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించాలని కరపత్రాలు పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యాటకరి సాయన్న,పాతర్ల హరీష్, సారంగాపూర్ మండల అధ్యక్షులు బోండ్ల రమేష్, నాయకులు దొడ నర్సయ్య,దొడ భోజన్న, దొడ అనిల్, దొడ దినేష్,సైదు నారాయణ, సైదు సాగర్, ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు.

# బజరంగ్దళ్ శాఖచే కేరళ మోడల్ స్కూల్ల్లో నషాముక్త్ భారత్ అభియాన్

**ఖానాపూర్ నవంబర్ 13 (ప్రజాజ్యోతి ) :** ఖానాపూర్ బజరంగ్ దళ్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కేరళ మోడల్ స్కూల్ ల్లో మత్తు వదలండి వెలుగు వైపు అడిగేయండి నషా ముక్తి కార్యక్రమం గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమంలో ఖానాపూర్ అడిషనల్ ఎస్సై దూటా జ్యోతి మణి బజరంగ్ దళ్ నాయకులు కాశివేణి ప్రణయ్ తంగళ్ళపల్లి రాజశేఖర్ జోగు లోకేష్ సందడి చంద్రశేఖర్ రోహిత్ లు పాల్గొన్నారు దేశంలో యువత మత్తుకు బానిసగా మారి బానిసగా మారడానికి కుట్రలు జరుగుతున్నాయని దీనికి ఆహ్వానిస్తాను పాకిస్తాన్ ఇరాన్ మయన్మార్ థాయిలాండ్ లావోస్ లాంటి దేశాల నుంచి మారక ద్రవ్యాలు దేశంలో ప్రవేశించి యువత జీవితాన్ని నాశనం చేసిందన్నారు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమం రూపొందించామని నాయకులు కాశి వేణి ప్రణయ్ అన్నరు పాఠశాలలలో మైనార్టీ తీరని విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల జరిగే ప్రమాదాన్ని దరికి రాకుండా మెలగాలని విద్యార్థులను ఉద్దేశించి ఎస్సై దూట జ్యోతి మని అన్నారు దీనికి 13 ఏళ్ల బాల బాలికలు 7 8 9 పది తరగతుల వాళ్లు ఉన్నట్లు సర్వేల్లో తేలిందని దీని నివారించేందుకు అవగాహన చేసుకోవాల్సిన అవసరం విద్యార్థిని విద్యార్థులతో పాటు పేరెంట్స్ పై ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో కేరళ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# టీఆర్పి లో చేరిన హై కోర్ట్ అడ్వకేట్ చుంచు లక్ష్మీ నారాయణ



**మంచిర్యాల ,13,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీర్థం ను పుచ్చుకున్న హై కోర్ట్ అడ్వకేట్ చుంచు లక్ష్మీ నారాయణ. పార్టీ సిద్ధాంతాలు, తీన్మార్ మల్లన్న పోరాట స్ఫూర్తికి ఆకర్షితులై, బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలని , బీసీ, ఎస్సీ, ఎస్టీల ఆత్మాభిమానంకొరకై ఏర్పడిన పార్టీలో కలిసి పనిచేయాలని నిర్ణయించుకుని గురువారం మంచిర్యాలలో పార్టీ లో చేరారు. మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మహేష్ వర్మ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . మీలాంటి అడ్వకేట్లు , మేధావులు, విద్యావంతులు మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకుని స్వచ్ఛందంగా పార్టీలో చేరాలని ఈ సందర్భంగా ఆయనను కోరారు. కలిసికట్టుగా ఉంటేనే మన రాజ్యాధికారం దక్కుతుందని, ఎవరెంతో వారికంత ప్రాధాన్యత ఉంటుందని, వచ్చేది బీసీల రాజ్యమే అని, ఇప్పటికైన పరాయి పార్టీ జెండాలను పక్కనబెట్టి, తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరి కలిసికట్టుగా ముందుకు సాగాలని కోరారు ప్రజల పక్షాన కొట్లాడే, పోరాడే నాయకులకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ స్వాగతం పలుకుతుందని అధ్యక్షులు మహేష్ వర్మ స్పష్టం చేశారు.

# ప్రిన్సిపాల్ పై దాడి కి పాల్పడ్డ వ్యక్తులపై చర్య తీసుకోవాలని కరస్పాండెంట్ శరత్ కుమార్ డిమాండ్..

**తాండూర్ నవంబర్ 13 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లాలోని స్మైల్ డిజీ హై స్కూల్ పాఠశాల ప్రిన్సిపాల్ పై పి డి ఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ తాండూర్ మండల కేంద్రంలోని విద్యా భారతి విద్యాసంస్థల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. తాండూర్ మండల కేంద్రంలో జిల్లా స్థాయి చెస్ పోటీల ప్రారంభానికి వచ్చిన మండల విద్యాధికారి మల్లేశంకు పాఠశాల ప్రిన్సిపాల్ పై దాడికి పాల్పడ్డ వ్యక్తులపై చర్య తీసుకోవాలని వినతి పత్రాన్ని కరస్పాండెంట్ అందజేశారు. విద్యా భారతి పాఠశాల ప్రిన్సిపాల్ సహాయ సరోజినితోపాటు ఉపాధ్యాయ బృందం సభ్యులందరూ నలబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.




# చెస్ పోటీలో ప్రారంభం. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకే పోటీలు..

**తాండూర్ నవంబర్ 13 (ప్రజాజ్యోతి):** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను పెంపొందించడానికి పోటీలను నిర్వహించడం జరుగుతుందని తాండూర్ మండల విద్యాధికారి మల్లేశం అన్నారు. గురువారం రోజున విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లాస్థాయి చెస్ పోటీలను ప్రారంభించి అనంతరం మాట్లాడారు . స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మంచిర్యాల ఆధ్వర్యంలో అండర్ 14 అండర్ 17 చెస్ బాలురు బాలికలు జోనల్ స్థాయి ఎంపిక పోటీలు మన మండలంలో నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. విద్యార్థులకు సంబంధించి ఏ కార్యక్రమం జరిగినా విద్యా భారతి హై స్కూల్ వారు వేదికతో పాటు భోజన సౌకర్యం కల్పించడం ఎంతో సంతోషకరమన్నారు. ప్రోగ్రాం కన్వీనర్ పాఠశాల కరస్పాండెంట్ సురభి శరత్ కుమార్ మాట్లాడుతూ పోటీల్లో గెలుపు ఓటములు సహజమేనని ఓడిన వారు నిరుత్సాహపడకుండా విజయం వైపుకు దృష్టి పెట్టాలన్నారు .జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని గెలుపొందిన విద్యార్థులు



రాష్ట్రస్థాయిలో కూడా పాల్గొని మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కొనియాడారు. ఈ పోటీల కు ఉమ్మడి జిల్లా నుండి 80 మంది క్రీడా కారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా పాఠశాల అకాడమీ డైరెక్టర్ సౌమ్య మంచిర్యాల ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ఎం డి యాకుబ్ ప్రిన్సిపాల్ సరోజినీ పోటీల పరిశీలకు రాలు కల్పన ఎస్.జి.ఎఫ్. ఆసిఫాబాద్ వెంకటేష్ సెక్రటరీ స్వామి పి.ఈ. టీ లు బాలకృష్ణ , రాజు , తారికేశ్వేరి, నాందేవ్, , తదితరులు పాల్గొన్నారు....

# సింగరేణి సింగరేణి జిఎం (పిపి)కు సింగరేణిబీసీ అండ్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సన్మానం

**టమంచిర్యాల ,13,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** సింగరేణి సింగరేణి ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ బి దేవేందర్ జిఎం ను సింగరేణిబీసీ అండ్ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాయకులూ ఘనంగా గురువారం సన్మానించారు .ఇటీవల నూతనంగా జనరల్ మేనేజర్ ప్రాజెక్టు ప్లానింగ్ గాపదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సత్కరించారు . ఈ సందర్భంగా జిఎం (పిపి) దేవేందర్ మాట్లాడుతూ,సంస్థ అభివృద్ధి కోసం అందరు సమిష్టిగా కృషి చేయాలని, అన్ని సంఘాలకు యాజమాన్యం పూర్తిగా సహకరిస్తుందని అన్నారు . తనను సత్కరించిన సింగరేణి బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేషన్ అసోసియేషన్ లోని అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన అధ్యక్షులు అమీరిశెట్టి నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ వివి రావు ,జనరల్ సెక్రెటరీ నల్లపూరి రమేష్, కార్పొరేట్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గోలి



వెంకటేశ్వర్లు, డిజిఎం కార్పొరేట్ కమిటీ అడ్వైజర్ ఎడవల్లి యాదగిరి, సీనియర్ సర్వే ఆఫీసర్ కార్పొరేట్ లైసెన్ ఆఫీసర్ వేముల మురళి డిజిఎం, రవి కుమార్, సిహెచ్ శ్రీనివాస్, పాల శ్రీనివాస్, మహేందర్ నాథ్, పిఎస్ నాగరాజు, సీనియర్ సర్వే అధికారి బి విజయ్ చందర్, సర్వే అధికారి చిందం శ్రీనివాస్, ఎడిషనల్ మేనేజర్ కే రవికుమార్, సీనియర్ సర్వే ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు

# విధులకు పంగనామాలు పెడుతున్న కార్పొరేషన్ అధికారులు

**మంచిర్యాల రూరల్ నవంబర్13(ప్రజాజ్యోతి):** మంచిర్యాల కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్లింత్ ఏరియా ధృవీకరణ పత్రం కోసం కార్పొరేషన్ కార్యాలయాన్ని ఆశ్రయించే ప్రజలు రోజులు గడిచినా అధికారులు విచారణ చేసి సర్టిఫికెట్ జారీ చేయక ప్రజలు అవస్థలు పడుతున్నారు. కొందరు సిబ్బంది మధ్యవర్తుల ద్వారా లంచాలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.కార్పొరేషన్ పరిధిలో పూర్వపు పురపాలక సంఘం ఏర్పడకముందే గృహాలు నిర్మించుకుని నివాసం ఉంటున్న పేద ప్రజలు ప్రస్తుతం తమ ఇళ్ల రిజిస్ట్రేషన్ కోసం ప్లింత్ ఏరియా సర్టిఫికెట్ అవసరమవడంతో కార్పొరేషన్ కార్యాలయ చుట్టూ తిరుగుతున్నారు. “రోజూ వెళ్లినా ఫైలు కదలదు, అధికారులు చూడరు. మధ్యవర్తులు మాత్రమే చురుగ్గా ఉంటున్నారు. డబ్బు ఇచ్చినవారికి మాత్రమే పని అవుతోంది” అని బాధితులు వాపోతున్నారు.

**జిల్లా కలెక్టర్ అదేశాలు బేఖాతరు!**

ప్రజల సమస్యలపై జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినా, కార్పొరేషన్ సిబ్బంది వాటిని పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్లింత్ ఏరియా ధ్రువీకరణ పత్రం కోసం కలెక్టర్ వివిధ సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేసిన కార్పొరేషన్ కార్యాలయ అధికారులు పట్టించుకున్న పాపానపోలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కార్పొరేషన్ పరిధిలో హరి గృహాలు కట్టుకున్న వారు, సంవత్సరాలుగా పన్నులు చెల్లిస్తున్న వారు కూడా ఇప్పుడు ఏరియా ధృవీకరణ పత్రం కోసం నానా తిప్పలు పడుతున్నారు. లంచం ఇవ్వకుంటే సర్టిఫికేట్ మంజూరు కానట్టే ఉందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కార్పొరేషన్ లో జరిగే కార్యకలాపాలపై దృష్టి సారించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

# బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి

✦ వివిధ బీసీ సంఘాల నాయకులు

మంచిర్యాల ,13,నవంబర్ (ప్రజాజ్యోతి ) : తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లులని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని వివిధ బీసీ సంఘాల నాయకులు కోరారు . బీసీ సమాజ్ ఆధ్వర్యంలో మంచిర్యాల బాలుర ఉన్నత పాటశాల మైదానం ఆవరణలో గురువారం జరిగిన చర్చ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని 9వ షెడ్యూల్లో చేర్పిస్తేనే బీసీ రిజర్వేషన్ల బిల్లు గట్టెక్కుతుందని, బీసీ బిడ్డలకు రిజర్వేషన్ల హక్కు దక్కాలంటే రాజ్యాంగ సవరణ ఒకటే పరిష్కారమని , నరేంద్ర మోడీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై చొరవ తీసుకోవాలని, బీసీల పట్ల తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. బీసీ కోటాలో ముస్లింలు ఉన్నారనే సాకుతో బీసీ రిజర్వేషన్లకు అడ్డుకోవడం తగదని, గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్, పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్లో సైతం ముస్లింలతో కూడుకుని ఉన్న బీసీ కోటాకి బిజెపి అభ్యంతరం చెప్పడం లేదని.. తెలంగాణలో సాకులు చెప్పడం తగదన్నారు . రిజర్వేషన్ల ద్వారానే వెనుకబడిన వర్గాల సమాన అభివృద్ధి సాధ్యమని, రాజ్యాంగ లక్ష్యాలు నెరవేరుతాయని, బీసీ బిడ్డల సహనాన్ని పరీక్షించవద్దని, అన్ని పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని తెలిపారు.




గతంలో తమిళనాడు లోని జయలలిత పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలు వేరువేరైనా కూడా పార్టీలకతీతంగా బీసీల మేలు కోసం పనిచేశాయని, నేడు అదే విశాల దృక్పథాన్ని ఆయా పార్టీల నాయకులు ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నరేడ్ల శ్రీనివాస్, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, బీసీ ఐక్య వేదిక అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, తెలంగాణ జన సమితి నాయకులు నీరటి రాజన్న, సామాజిక ఉద్యమకారులు కామిల్ల జయరావు, ప్రముఖ న్యాయవాది కర్రె లచ్చన్న,గాదె సత్యం, బియ్యాల సత్తయ్య, రాజేశం గౌడ్, కర్ణె శ్రీధర్, సదానందం, సల్ల విజయ్ కుమార్, షబ్బీర్ పాషా, మొగిలి తిరుపతి, కైరం జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి..

తాండూర్ నవంబర్ 13 (ప్రజాజ్యోతి): రోడ్డు భద్రత నియమాలు పాటించాలని తాండూర్ ఎఎస్సై ఉస్మాన్ అన్నారు. మండల కేంద్రంలోని ఐబీ లో గురువారం ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, భీమా, వాహన పత్రాలు దగ్గర ఉంచు కోవలన్నారు. అలాగే సైబర్ మోసాలపై అవగాహన పెంచుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ హుస్సేన్ కానిస్టేబుళ్ళు రాజేంద్రప్రసాద్, భరత్, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన కోనేరు కృష్ణారావు



కాగజ్‌నగర్ రూరల్ : నవంబర్ 13 (ప్రజా జ్యోతి): కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్డులోని శ్రీనిధి జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని మాజీ జెడ్పీ చైర్మెన్ కోనేరు కృష్ణారావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు న్యాయమైన కనీస మద్దతు ధర లభించేలా చూడాలని, పత్తి కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతు సంక్షేమమే మా ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, సీపీఓ వెంగల్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్టీపీపీలో ప్రపంచ నాణ్యత దినోత్సవం




జైపూర్: నవంబర్ 13 (ప్రజా జ్యోతి): జైపూర్ మండలంలోని ఎస్టీపీపీ లో గురువారం ప్రపంచ నాణ్యత దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్టీపీపీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్. చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు,ఈ మేరకు అధికారులతో కలిసి సిబ్బంది నాణ్యత దినోత్సవం ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ఈడి చిరంజీవి మాట్లాడుతూ నాణ్యత అనేది కేవలం ఒక వ్యవస్థ లేదా ఒకరి బాధ్యత కాదు సంస్థలోని ప్రతి ఒక్కరి ఆలోచన, కట్టుబాటు కావాలి. రక్షణ ఎంత అవసరమో, నాణ్యత కూడా అంతే ముఖ్యమైనది. మారుతున్న సాంకేతిక పరిణామాలు, పెరుగుతున్న అంచనాల నేపథ్యంలో నాణ్యత ప్రాముఖ్యత మరింత పెరిగిందన్నారు.ప్రతి నిర్ణయంలో నాణ్యతను భాగం చేస్తే సంస్థ పనితీరు మెరుగుపడుతుంది. నష్టాలు తగ్గి, అభివృద్ధి దిశగా ప్రయాణించవచ్చు. సంస్థ నిర్దేశించిన ప్రమాణాలను పాటిస్తే, నాణ్యమైన ఉత్పత్తి అందించగలుగుతాము. తద్వారా రాష్ట్ర, దేశ అభివృద్ధిలో భాగస్వాములమవుతాము అని తెలిపారు.ప్రతి సంవత్సరం నవంబర్ రెండవ వారాన్ని ప్రపంచ నాణ్యత వారంగా, నవంబర్ రెండవ గురువారాన్ని ప్రపంచ నాణ్యత దినోత్సవంగా గుర్తించి జరుపుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జీఎం,ఎం. నరసింహారావు, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, ఏజీఎం (సోలార్)ఎస్. శ్రీనివాస్, ఏఐటియుసి పిట్ సెక్రటరీ సత్యనారాయణ, సిఎంఓఎఐ బ్రాంచ్ అధ్యక్షుడు డి.పంతులా,డిజిఎం (సివిల్) ఆజాజుల్లా ఖాన్, డిజిఎం (పర్సనల్) డి.కిరణ్‌బాబు, క్వాలిటీ ఇంజనీర్ విష్ణు వర్ధన్ రెడ్డి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 42% రిజర్వేషన్ ఇవ్వాలి :అజ్మీరా శ్యామ్ నాయక్



ఆసిఫాబాద్, నవంబరు 13:ప్రజా జ్యోతి: బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంఘాలు చేపట్టిన ధర్నాకు కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ మద్దతు తెలిపారు. గురువారం ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్యామ్ నాయక్ మాట్లాడుతూ, బీసీలు సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నారని, వారికి తగిన న్యాయం జరగాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ బీసీ వర్గాల సంక్షేమం కోసం కట్టుబడి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కేశవరావు మాదిగ, బీసీ సంఘం అధ్యక్షులు రూప్నర్ రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి. నిజాం, విశ్వనాథ్, జక్కన్న బాలు, కమలాకర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వైరాగడే మారుతి పటేల్ తదితరులు పాల్గొన్నారు. బీసీ సంఘాల నాయకులు ప్రభుత్వం తక్షణమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ నినాదాలు చేశారు

## ఈ నెల 15 న తెలంగాణ రాష్ట్ర ఓపెన్ ప్రైజ్ మనీ చెస్ టోర్నమెంట్

మంచిర్యాల ,13,నవంబర్ (ప్రజాజ్యోతి ) : మంచిర్యాల జిల్లా అర్జున చారిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 33వ వార్షిక తాటిపల్లి గోపాలకృష్ణ తెలంగాణ రాష్ట్ర ఓపెన్ ప్రైజ్ మనీ చెస్ టోర్నమెంట్ 15 న వాసవి భవన్ ఫంక్షన్ హాల్..ఆసిఫాబాద్ లో నిర్వహిస్తున్నట్లు న్యూ కిడ్స్ చెస్ అకాడమీ నిర్వాహకులు తెలిపారు. పూర్తి వివరాలకు పి. లక్ష్మణా చారి, న్యూ కిడ్స్ చెస్ అకాడమీ, మంచిర్యాల మొబైల్ నం. 63023 13220, వాట్స్ అప్ నం. 8374617935 లను సంప్రదించా లని కోరారు .ఇందులో పాల్గొనడానికి ఎలాంటి ప్రవేశ రుసుము లేదని తెలిపారు . మొత్తం నగదు బహుమతి 25 వేలని , ఇందులో 1వ బహుమతి 10 వేలు, 2వ బహుమతి 7 వేలు, 3వ బహుమతి 5 వేలు, 4వ బహుమతి 2 వేలు, 5వ బహుమతి ఒక వెయ్యి అని వివరించారు. ఈ నెల 15 న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .ఇందులో పాల్గొనే క్రీడాకారులందరికి ఉచిత భోజన సదుపాయం కలదని, చదరంగ క్రీడాకారులు వారి చెస్ బోర్డులు కాయిన్స్ వెంట తీసుకోని రావాలని నిర్వాహకులు సూచించారు.

# మంచిర్యాల జిల్లాలో ఆహ్లాదకరంగా వయోవృద్ధుల ఆటల,పోటీలు

✦ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం- 2025 వారోత్సవాల రెండవరోజు

**మంచిర్యాల ,13,నవంబర్ (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం- 2025 వారోత్సవాల సందర్భంగా రెండవరోజు గురువారం మంచిర్యాల జిల్లాలోని గోదావరి రోడ్డు లోపల ప్రభుత్వ జూనియర్ కళాశాల దగ్గర వాటర్ ట్యాంక్ పక్కన ఉన్న సెన్నైన సీనియర్ సిటిజన్స్ డేకేర్ సెంటర్లో వయోవృద్ధులకు ఆటల,పోటీలను ఆహ్లాదకరంగా నిర్వహించారు. హౌసి హౌసి (తమ్బోల), లూడో(పాచికలు), క్యారమ్స్ ,చెస్ ,పాటల పోటీలు, అంత్యాక్షరి లాంటి వాటిల్లో వయో వృద్ధులు తమ వృద్ధాప్యాయాన్ని మరచి చురుకుగా ఉత్సాహకంగా పాల్గొనడం విశేషం . తమ యుక్త వయస్సులో తాము పాల్గొన్న ఆటలను ఒకరి కొకరు పంచుకుని ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు తెచుఉకున్నారు .ఈ ఆటల పోటీల కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ డే సెంటర్ అధ్యక్షులు. ఎన్ వెంకటేస్వర్ రావ్ , ప్రదాన కార్యదర్శి. ఈ



.మహేందర్ రాజు, గౌరవ సలహాదారు రాళ్ళబండి రాజన్న, కార్యవర్గ సబ్యులు రమేష్ రెడ్డి, ప్రభాకర్, రవీందర్రావు ఆ రాజిరెడ్డి, దేవిదాస్ , పోచయ్య రాజిరెడ్డి మధుసూదన్ రెడ్డి ప్రభాకర్ జగ్గారావు ,బాపురావు, భాస్కరరావు,రాజయ్య, మల్లేశం, నరేందర్ రెడ్డి, సత్యనారాయణ, రాజయ్య, లింగమూర్తి ఇతర కార్యవర్గ సభ్యులు, వృద్ధులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ల సాధనకు ఢిల్లీ వేదిక కావాలి : బీసీ జేఏసీ చైర్మన్ రమేష్ రూపునర్

**ఆసిఫాబాద్ నవంబర్ 13 ప్రజా జ్యోతి:** బీసీలకు రాజ్యాంగబద్ధంగా ఉద్యోగ, విద్య, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో గురువారం ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బీసీ ధర్మపోరాట దీక్షను నిర్వహించారు. జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ రమేష్ రూపునర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అజ్మీరా శ్యామ్‌నాయక్, ఎంఆర్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ రూపునర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్ల కోసం కేంద్రంపై వత్తిడి తెచ్చాలని కోరారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో రాహుల్ గాంధీ, ఇండియా కూటమి నేతలతో సమన్వయం చేసుకొని బీసీలకు న్యాయం జరిగే వరకు పార్లమెంట్‌ను స్తంభింపజేయాలని సూచించారు. బీసీల మాటను పట్టించుకోకుండా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు తాడోపేడో చూపించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు అమలు చేసి, ఈడబ్ల్యూఎస్ జనాభా కంటే ఎక్కువగా 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చినట్టే బీసీలకు కూడా రాజ్యాంగ సవరణ ద్వారా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రెడ్డి జాగృతి నాయకులు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించి బీసీ రిజర్వేషన్‌పై ఆటంకాలు సృష్టించారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కాకపోతే తెలంగాణ ఉద్యమ తరహాలో ఆందోళనలు



చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 16న 'రన్ ఫర్ సోషల్ జస్టిస్', 18న ఎంపీలతో 'ములాఖత్', డిసెంబర్ మొదటి వారంలో 'పార్లమెంట్ ముట్టడి', మూడో వారంలో 'బస్సు యాత్ర', జనవరి 4న హైదరాబాదులో 'వేల వృత్తులు%–%కోట్ల గొంతులు' పేరిట భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ జేఏసీ కోఆర్డినేటర్ ప్రణయ్‌కుమార్, వైస్ చైర్మన్లు గాజుల జక్కన్న, పొన్న రమేష్, మేరాజ్ భాయ్, వైరాగడి మారుతి పటేల్, నికోడె రవీందర్ (అడ్వకేట్), జైభీమ్ సంఘం నాయకుడు ఝాడే అశోక్, గంగపుత్ర సంఘం మోరేశ్వర్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జూలూరి శంకర్, ఆరే సంఘం జయరాం, బీసీ సంక్షేమ సంఘం నాయకులు గురునులే మేం గజీ, విద్యార్థి సంఘం అధ్యక్షుడు లోబడే లహు కుమార్ తదితరులు పాల్గొన్నారు

# జెర్సీలు పంపిణీ చేసిన బేర వేణుగోపాలరావు..

**మందమర్రి, నవంబర్ 13(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణానికి చెందిన ఆర్.టి.ఎ ఏజెంట్, కాంగ్రెస్ నాయకులు బేర వేణుగోపాలరావు స్థానిక ఫుట్‌బాల్ క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ చేశారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచి రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో పాల్గొననున్న జట్టుకు ప్రోత్సాహంగా ఈ కార్యక్రమం చేపట్టారు. క్రీడాకారులను ప్రోత్సహించాలని తన పిల్లలు బేర నిర్మిత, బేర మేనితల కోరిక మేరకు జెర్సీలు అందజేసినట్లు వేణుగోపాలరావు



తెలిపారు. విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను కనబరచి జిల్లాకు కీర్తి తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ బాయ్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్ పి. రాజయ్య, రమేష్, కోచ్ గాలి పెల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల పోరాట ఫలితమే శ్రావణి కుటుంబానికి పరిహారం

**గేర్రె గ్రామం కులహత్య ఘటనపై అధికారుల స్పందన**

**ఆసిఫాబాద్ నవంబర్ 13 ప్రజా జ్యోతి:** గత నెల 18న దహేగం మండలం గేర్రె గ్రామంలో జరిగిన కుల దురహంకార హత్య ఘటనపై ప్రజా సంఘాలు దశలవారీగా చేసిన పోరాటం ఫలితంగా బాధితురాలు శ్రావణి కుటుంబానికి ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందింది. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం జిల్లా కలెక్టర్, ఎస్పీలు స్పందించి శ్రావణి కుటుంబానికి ఒక లక్ష రూపాయలు నగదు, ?4,12,500 విలువైన ప్రొసీడింగ్ కాపీలు మరియు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినట్లు అధికారులు తెలిపారు. మహిళా సంఘాలు ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునే దిశగా ముందుకు వచ్చాయి. శ్రావణి చిన్న తమ్ముడు గురుకుల పాఠశాలలో చదువుకోవడానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇది మొదటి దశ ఫలితం మాత్రమేనని, బాధిత కుటుంబానికి పూర్తి న్యాయం జరగడానికి తాము పోరాటాన్ని కొనసాగిస్తామని చెప్పారు.ఈ నెల 22న "ఛలో కలెక్టరేట్" కార్యక్రమం నిర్వహించి, శ్రావణి కుటుంబానికి 5 ఎకరాల భూమి, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, ?25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీయస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివై ఎఫ్ఐ అధ్యక్ష%–%కార్యదర్శులు గెడం, టికానంద్, గుడిసెల కార్తీక్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# భారత గౌరవ సమ్మాన్ జాతీయ పురస్కారాలకు దరఖాస్తులు ఆహ్వానం

**రామకృష్ణాపూర్, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):** తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషి చేస్తున్న వారిని భారత గౌరవ సన్మాన పురస్కార్ పేరిట జాతీయ పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మాచవరం గౌరీశంకర్ గురువారం ప్రకటనలో తెలిపారు. సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషిచేసిన వారికి జాతీయ స్థాయిలో భారత గౌరవ సమ్మాన్ పురస్కారంతో పాటు గ్లోబల్ ఎక్సలెన్సీ పురస్కారం, ఐకానిక్ అవార్డు, లెజెండరీ పురస్కారాలతో సత్కరించి, వారి సేవలను అభినందిస్తూ, వారిని ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. వాస్తు, జ్యోతిష్యం, విద్య, నాలెడ్జ్, కల్చరల్, సామాజిక సేవ, లీడర్స్, స్పెషల్ టాలెంట్ తదితర వివిధ రంగాలలో పనిచేస్తున్న వారు ఈ పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు నవంబర్ 25, 2025 తమ దరఖాస్తులను అందజేయాలని సూచించారు. దేశ రాజధాని అయిన న్యూఢిల్లీలోని భాయ్ వీర్ సింగ్ మార్గ్, సెక్టార్ 2 గోలే మార్కెట్ లో గల యూనిట్ ఆఫ్ రాష్ట్రీయ ఏక్తా సమితిలో భాగమైన నెంబర్ 7 లోని ఎన్ఎం సెంటర్ లో డిసెంబర్ 07, 2025న నిర్వహించు కార్యక్రమంలో వారిని జాతీయ స్థాయి పురస్కారాలతో సత్కరించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9985275385, 7382592852 సెల్ నెంబర్లను సంప్రదించాలని సూచించారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**మందమర్రి, నవంబర్ 13 (ప్రజాజ్యోతి):** మందమర్రి మండలంలోని బురదగూడెం మదర్సా సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బొక్కలగుట్ట గ్రామానికి చెందిన ఒళ్లపు నరసయ్య (45) మృతి చెందగా, ఆయన కుమారుడు వెంకటేష్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. రాంగ్ రూట్‌లో అతివేగంగా వచ్చిన ఆటో ట్రాలీ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. గాయపడిన నరసయ్యను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.. మృతుడి భార్య లత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. రాంగ్ రూట్‌లో వచ్చే వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

# ప్రజా సేవ పట్ల అంకితభావం వ్యక్తం చేసిన సీఈఓ గారు



**అసిఫాబాద్, కొమురం భీం జిల్లా నవంబర్ 13 ప్రజా జ్యోతి క్రైమ్ క రిపోర్టర్ :** ప్రజా జ్యోతి ఆధ్వర్యంలో అసిఫాబాద్‌లో ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రజా జ్యోతి సీఈఓ గారే అధ్యక్షత వహించగా, జిల్లాలోని అన్ని మండలాల నుండి ప్రతినిధులు, రిపోర్టర్లు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు. ప్రారంభంలో ప్రజా జ్యోతి బృంద సభ్యులు సీఈఓ గారికి పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం జ్యోతి దీపప్రజ్వలన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పత్రికా విలువలు, ప్రజా సేవా ధ్యేయం, మీడియా పాత్రపై వివిధ అంశాలపై చర్చ జరిగింది. సీఈఓ గారు మాట్లాడుతూ "ప్రజా జ్యోతి ప్రజల హృదయ స్వరం. ఈ పత్రికను కేవలం వార్తాపత్రికగా కాకుండా ప్రజా హక్కుల పరిరక్షక వేదికగా నిలపడం మా లక్ష్యం. సమాజంలో సత్యం, న్యాయం, నైతికత కోసం ప్రతి ప్రతినిధి తన కలాన్ని సమాజ సేవకు అంకితం చేయాలి. ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవడం ప్రతి జర్నలిస్టు ప్రధాన బాధ్యత" అని పేర్కొన్నారు. ఆయన ఇంకా మాట్లాడుతూ "పత్రిక అనేది అధికారుల తప్పులను బయటపెట్టడానికి కాదు, నిజమైన సేవా దృక్పథంతో సమాజాన్ని సరిదిద్దడానికి. ప్రతి వార్తా కథనం ప్రజా నమ్మకానికి అద్దం పడేలా ఉండాలి" అని సూచించారు. తరువాత పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఎదురయ్యే సమాచార లోపాలు, అధికారుల నిర్లక్ష్యం, ప్రజా సమస్యల ప్రతిబింబంపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పత్రికా రంగంలో ఎదురయ్యే సవాళ్లను చర్చిస్తూ, ప్రజా జ్యోతి అందిస్తున్న మద్దతు, మార్గదర్శకతకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో కొత్తగా నియమితులైన రిపోర్టర్లకు పరిచయం కార్యక్రమం నిర్వహించబడింది. సీనియర్ ప్రతినిధులు వారికి ప్రోత్సాహక వచనాలు అందించి బాధ్యతతో, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజా జ్యోతి ప్రతినిధులు సామాజిక సేవా కార్యక్రమాలపైనా దృష్టి పెట్టాలని, పాఠకులతో సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తూ ప్రజా అవగాహన పెంపొందించాలని నిర్ణయించారు. కార్యక్రమం చివరలో సీఈఓ గారు ప్రతి ప్రతినిధికి అభినందనలు తెలుపుతూ, భవిష్యత్తులో ప్రజా జ్యోతి పత్రికను రాష్ట్ర స్థాయిలో మరింత ముందుకు తీసుకువెళ్లేలా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. చివరగా సాంస్కృతిక కార్యక్రమాలు, చాయ్ విందు, ఫోటో సెషన్‌లతో సమావేశం ఆనందోత్సాహంగా ముగిసింది.

# యోగ,ధ్యానం వల్ల మానవాళికి శ్రేయస్సు,సంపూర్ణత్వాన్ని కలుగజేస్తాయి





✦ **320జి గవర్నర్ లయన్ సింహారాజు కోదండరాం**

**మంచిర్యాల ,13,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** యోగ,ధ్యానం వల్ల మానవాళికి శ్రేయస్సు,సంపూర్ణత్వాన్ని కలుగజేస్తాయని 320జి గవర్నర్ లయన్ సింహారాజు కోదండరాం అన్నారు .మంచిర్యాలలోని ఓవర్ బ్రిడ్జి వద్ద గల జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ భవన్ (వికాస తరంగిణి భవన్)లో ఈ నెల 12 నుంచి 14 వరకు మూడు రోజుల పాటు ఉచిత యోగ, ధ్యానం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు బుధవారం రాత్రి ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న 320జి గవర్నర్ లయన్ సింహారాజు కోదండరాం మూడు రోజుల యోగ, ధ్యానం,ఆరోగ్య కార్యక్రమాలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.ప్రపంచ మానవాళి అందరు ఆరోగ్యముగా, ఆనందముగా ఉండాలనే లక్ష్యంతో మానవ సేవే మాధవ సేవ అని భావించి లయన్స్ ఇంటర్నేషనల్ లక్ష్యాలకు అనుగుణంగాదఅందరు ఆరోగ్యంగా ఉండే విధంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రముఖ యోగ గురువు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, యోగ విశిష్టతను తెలిపి, మానవ జీవితానికి యోగ ఎంతో అవసరమని, యోగ ప్రక్రియలు సాధన చేయించారు.ధ్యాన శిక్షకులు లయన్ ఎస్. సింగమ రాజు మాట్లాడుతూ, మానవుని మానసిక వికాసానికి ధ్యానం తప్పనిసరని తెలిపి, యోగ, ధ్యానం వలన మానవునికి శారీరక, మానసిక సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని తెలియజేస్తూ, సాధకులచే ధ్యానం అభ్యాసం చేయించారు. ఈ కార్యక్ర మంలో మాజీ మల్టీపుల్ కౌన్సిల్ చైర్మన్ లయన్ హన్మాండ్ల రాజిరెడ్డి,320జి జిల్లా ఉప గవర్నర్ లయన్ మోర భద్రేశం,జిల్లా డైయాభేటీస్ కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ కె. సుగుణకర్ రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వికాస తరంగిణి కోఆర్డినేటర్ లయన్ పిన్నమనేని హన్మ%శీ%త రావు,320జి జిల్లా యల్ సి ఐ ఫ్ జిల్లా కోఆర్డినేటర్ లయన్ డాక్టర్ ఉదారి చంద్రమోహన్, రీజియన్ ఛైర్పర్సన్ లయన్ ఉస్కామల్ల రాజేంద్ర ప్రసాద్, జోన్ ఛైర్పర్సన్స్ లయన్ మోదుంపురం వెంకటేశ్వర్, లయన్ భీమా మల్లేష్, లయన్ శ్రీరామోజు రమేష్ బాబు, లయన్ అరసవల్లి బాలాజీ, జిల్లా నాయకులు లయన్ రామాంజనేయులు, లయన్ వినయ్ కుమార్, లయన్ సద్దనపు రాంచందర్,, లయన్ రాజేశ్వర్, లయన్ కర్రె లచ్చన్న,రీజియన్ 10 మరియు 11 లలోని క్లబ్ ల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, లయన్ సభ్యులు యోగ, మెడిటేషన్ సాధకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకాగ్రతతో చదివి సమాజానికి మెరుగైన వైద్య సేవలు అందించాలి

✦ **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**





**మంచిర్యాల ,13,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** వైద్య కళాశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు ఏకాగ్రతతో చదివి సమాజానికి విలువలతో కూడిన మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల ప్రభుత్వ వైద్య కళాశాలలో 2025 సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ సులేమాన్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య విద్యార్థులు ఏకాగ్రతతో చదివి సమాజానికి మంచి వైద్య నైపుణ్యం, విలువలతో కూడిన మెరుగైన వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు పూర్తి స్థాయిలో సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, వసతి గృహంలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 31 నాటికి గుడిపేటలో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వం రాష్ట్రాన్ని మెడికల్ హబ్ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటుందన్నారు . ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, జిల్లాలోని లక్షెట్టిపేట, చెన్నూర్, బెల్లంపల్లి ప్రాంతాలలో సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటుచేసి ప్రతిరోజు దాదాపు 500 మంది ప్రజలకు వైద్య సేవలను అందించడం జరుగుతుందని, మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆసుపత్రులు, వైద్య కళాశాల ద్వారా సమీప జిల్లాల నుంచె కాకుండా పక్క రాష్ట్రాల నుంచి ప్రజలు వైద్య సేవలు పొందుతున్నారన్నారు. వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల నుంఛి ప్రజలు మెరుగైన వైద్య సేవలు ఆశిస్తారని, తదనగుణంగా విద్యార్థులు విద్యలో నైపుణ్యం పొందాలని, ప్రభుత్వ వైద్య రంగాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు వైద్యులు, నర్సులు, సిబ్బందిని నియమించడం జరుగుతుందన్నారు . పీడియాట్రిషియన్, అనస్తీసియా, ఇతర వైద్య నిపుణులను తయారు చేసి ప్రజలకు సేవలు అందించడం కోసం కృషి చేస్తున్నామని, ప్రైవేట్ ఆసుపత్రులు తప్పనిసరిగా మెడికల్ కౌన్సిల్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, నిరుపేదలకు వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 2047 రైసింగ్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా దేశానికి స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలు 2047 నాటికి పూర్తవుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థకు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 5.౦లో జాతీయస్థాయి ఉత్తమ అవార్డు

**కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి నుండి అవార్డును స్వీకరించిన సీఎండీ ఎన్. బలరామ్**



**మంచిర్యాల, 13, నవంబర్ (( ప్రజా జ్యోతి):** కేంద్ర బొగ్గు, గనుల శాఖ ఆధ్వర్యంలో కోల్ ఇండియా కంపెనీలు, సింగరేణి ఇతర గనుల సంస్థలలో నిర్వహించిన స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 5.0 కార్యక్రమంలో సింగరేణి సంస్థ జాతీయ స్థాయిలో అత్యుత్తమ కంపెనీగా ఎంపికైంది. గురువారం సాయంత్రం న్యూ ఢిల్లీలో జరిగిన బహుమతి ప్రదానోత్సవం వేడుకలలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి సింగరేణి సంస్థకు లభించిన అత్యుత్తమ స్వచ్ఛత కంపెనీ అవార్డును సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ కు అందజేశారు. దీనిపై సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ తన హర్షం ప్రకటించారు. సింగరేణి సంస్థలో స్పెషల్ క్యాంపెయిన్ 5.0 ను విజయవంతం చేసిన ఉద్యోగులను, అధికారులను సీఎండి అభినందించారు. సింగరేణి సంస్థ బొగ్గు, విద్యుత్ గ్రీన్ ఎనర్జీ వంటి ఉత్పత్తిలోనే కాదు పచ్చదనం, పరిశుభ్రతలో కూడా మంచి పేరు తీసుకురావడం సంతోషకరమన్నారు. గత నెల గాంధీ జయంతి నుండి 30 రోజులు పాటు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గనుల ప్రాంతాలలో స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 5.0 ను నిర్వహించారు. ఈ క్యాంపెయిన్ లో భాగంగా సింగరేణి సంస్థ అన్ని ఏరియాల్లో కార్యాలయాలను, ప్రాంగణాలను పరిశుభ్రపరచడం, అవసరం లేని ఫైళ్లను గుర్తించి వాటిని తొలగించడం వంటి పనులను చేపట్టింది. సింగరేణి వ్యాప్తంగా మొత్తం 355 ప్రదేశాలలో 765583 చదరపు అడుగుల విస్తీర్ణంలో శుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే వివిధ శాఖల్లో సంవత్సరాల తరబడి నిరుపయోగంగా పడి ఉన్న ఫైళ్లను కూడా తొలగించారు. 1లక్ష 70 వేల ఫైళ్లను తనిఖీ చేసి వీటినుంచి పూర్తిగా నిరుపయోగమని భావించిన 56 వేల 200 ఫైళ్లను సంబంధిత కార్యాలయాల గనుల నుంచి తొలగించారు. దేశవ్యాప్తంగా కోల్ ఇండియా కంపెనీలతోపాటు ఇతర కంపెనీలు కలిసి 14 సంస్థలలో ఈ కార్యక్రమం చేపట్టగా సింగరేణి సంస్థ అన్నింటినీ మించి అగ్రస్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు శాఖ కార్యదర్శి విక్రమ్ దేవ్ దత్, బొగ్గు మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సిర్పూర్[టి]ప్రభుత్వ జూని యర్ కళాశాలను సందర్శించి రికార్డులను పరిశీ లించిన [డిఐఈఓ]



**విద్యార్థుల హాజరు శాతం పెంచి పూర్తిస్థాయిలో బోధన సంసిద్ధత చేసి మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యా ధికారి రాందాస్**

**సిర్పూర్(టి) నవంబర్ 13, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా ఇంటర్మీడియ ట్ విద్యాధికారి రాందాస్,అనంత రం రికార్డులను పరిశీలించారు. అట్టి సందర్భంలో జిల్లా డిఐఈఓ రాందాస్ మాట్లాడుతూ విద్యా ర్థుల హాజరు,పరిశీలించి పెంచా లని అన్నారు.సిలబస్ పూర్తి చేసి నాణ్యమైన విద్య బోధన,అందిం చాలని సూచించారు. రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పరీక్షల సంసిద్ధత చేయాలని అన్నారు. అదేవిధంగా మెరుగైన ఫలితాల సాధనకై ముఖ్యమైన సూచనలు చేశారు. అదేవిధంగా హాజరు తక్కువగా ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారి హాజరు శాతాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులు తరగ తులకు ప్రతిరోజూ సమయానికి హాజరై, పాఠ్యాంశాలపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు.వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు తయారు చేసిన స్టడీ మెటీరియల్ ను ఈ సంద ర్భంగావిద్యార్థులకు అందించారు. ప్రిన్సిపల్ సి. హెచ్ తిరుపతి ఉపాధ్యాయ బృందం మాట్లాడు తూ డి ఐ ఈ ఓ రాందాస్ చేసిన సూచనలను తూచా తప్పకుండా పాటిస్తామని అన్నారు.





# సిర్పూర్(టి)ప్రభుత్వ జూని యర్ కళాశాలను సందర్శించి రికార్డులను పరిశీలించిన (డిఐఈఓ)

**విద్యార్థుల హాజరు శాతం పెంచి పూర్తిస్థాయిలో బోధన సంసిద్ధత చేసి మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యా ధికారి రాందాస్**

**సిర్పూర్(టి) నవంబర్ 13, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా ఇంటర్మీడియ ట్ విద్యాధికారి రాందాస్,అనంత రం రికార్డులను పరిశీలించారు. అట్టి సందర్భంలో జిల్లా డిఐఈఓ రాందాస్ మాట్లాడుతూ విద్యా ర్థుల హాజరు,పరిశీలించి పెంచా లని అన్నారు.సిలబస్ పూర్తి చేసి నాణ్యమైన విద్య బోధన,అందిం చాలని సూచించారు. రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పరీక్షల సంసిద్ధత చేయాలని అన్నారు. అదేవిధంగా మెరుగైన ఫలితాల సాధనకై ముఖ్యమైన సూచనలు చేశారు.ద అదేవిధంగా హాజరు తక్కువగా ఉన్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారి హాజరు శాతాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులు తరగ తులకు ప్రతిరోజూ సమయానికి హాజరై,పాఠ్యాంశాలపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు.వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు తయారు చేసిన స్టడీ మెటీరియల్ ను ఈ సంద ర్భంగావిద్యార్థులకు అందించారు. ప్రిన్సిపల్ సి.హెచ్ తిరుపతి ఉపాధ్యాయ బృందం మాట్లాడు తూ డిఐఈ ఓ రాందాస్ చేసిన సూచనలను తూచా తప్పకుండా పాటిస్తామని అన్నారు.విద్యార్థు లు కూడా డిఐఓ చేసిన సూచనలను దృష్టిలో ఉంచుకొని క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని అన్నారు. రాబోయే వార్షిక పరీక్షలో ఉత్తమ ఫలి సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని విద్యార్థులను సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఐ ఈ ఓ చేసిన సూచనలను దృష్టిలో ఉంచుకొని క్రమం తప్పకుండా కళాశాలకు హాజరుకావాలని అన్నారు.రాబో యే వార్షిక పరీక్షలో ఉత్తమ ఫలి సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని విద్యార్థులను సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిర్పూర్(టి)మండల పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బోడ వినోద్

**సిబ్బందితో కలిసి సన్మానించి ఎంపీడీఓ పి.సత్యనారాయణ**



**సిర్పూర్(టి) నవంబర్ 13 ప్రజాజ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల పరిషత్ కార్యాలయంలో మండల నూతన పంచాయితీ అధికారిగా బాధ్యత లు స్వీకరించిన బోడ వినోద్,మం డలంలోని16 గ్రామపంచాయతీల కార్యదర్శిలు,కార్యాలయసిబ్బంది సిబ్బందితో కలిసి ఎంపీడీఓ పి. సత్యనారాయణ నూతన పంచా యతీ అధికారి బోడ వినోద్ కు ఘనంగా స్వాగతించారు.అనంత రం శాలువాతో సన్మానించి సత్క రించారు.ఎంపీడీఓ పి.సత్యనా రాయణ మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావం కలిగి నిరంత రం ప్రజలకు అందుబాటులో ఉం డి ప్రజా సమస్యలను పరిష్కరిం చి,పారదర్శకతతో జవాబు దారి తనంతో విధులు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండ ల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సిబ్బంది,పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఊపందుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

కాగజ్‌నగర్ టౌన్: లబ్ధిదారుల్లో ఆఖరి దశ పూర్తి చేసుకొని మరో రెండు నెలల్లో ఇళ్ల నిర్మాణానికి పూజా కార్యక్రమాలు చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మిగిలిన 20 శాతం మంది లబ్ధిదారులకు కూడా రుణాలు అందించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు అధికారులు, సిబ్బంది అవగాహన కల్పిస్తున్నప్పటికీ సాంకేతిక కారణాలతో ఇబ్బంది పడుతున్నారు. పట్టణ ప్రాంతాల్లో, మురికి వాడల్లో నివసిస్తున్న వారికి చిన్న పాటి స్థలం ఉండడంతో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనప్పటికీ కట్టుకోలేని వారికి ప్రభుత్వం నిబంధనలు సడలించడంతో ఆనందం వ్యక్తం అవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిబంధనలు సడలించడంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జిల్లా వ్యాప్తంగా వేగం పుంజుకునే అవకాశాలున్నాయి. మొత్తం 1,625 ఇళ్ల మంజూరుకు గానూ 1,000కి పైగా నిర్మాణాలు కొనసాగుతున్నాయి. పలు కారణాలతో నిర్మాణం చేపట్టకుంటే వారి వద్ద నుంచి నాన్ విల్లింగ్ పత్రాలు తీసుకొంటున్నారు. గతంలో మొదటి విడతలో స్థలంలేక ఇబ్బందులు పడి నిర్మాణం మొదలు పెట్టలేని వారికి 400 చదరపు అడుగుల్లోనే నిర్మాణానికి అనుమతినిస్తూ జీవో జారి చేసింది. 400 చదరపు అడుగుల కంటే తక్కువగా స్థలం ఉన్న చోట జీం1 నిర్మాణం కూడా చేపట్టవచ్చని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు అ?ధికారులు పేర్కొంటున్నారు. గతంలో 600 చదరపు అడుగులలోనే నిర్మాణాలు ఉండాలని నిబంధనలుండేవి. అయినా కూడా నిర్మాణం చేపట్టేందుకు ఆసక్తి లేకుంటే రాయించుకొని సంబంధిత శాఖకు పంపిస్తున్నారు. వీటి స్థానంలో ఎవరిని ఎంపిక చేస్తారో ఇంకా తెలియడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఇళ్లు మొదలు పెట్టని లబ్ధిదారుల కోసం వెసులుబాటు కల్పించడంతో లబ్ధిదారులకు తెలియజేసేందుకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు.

## ఆంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

**హాజరైన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి**

**సారంగాపూర్, నవంబర్ 13,ప్రజా జ్యోతి:** మండలంలో ఆధ్యాత్మిక వైభవం నిండిన ఘట్టం చోటు చేసుకుంది. గౌడ్ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన త్రయాహ్నిక మహోత్సవం భక్తి స్ఫూర్తిని నింపింది. హంపి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ జగద్గురు విద్యారణ్య భారతీ స్వామీజీ, శ్రీ గురుముల చంద్రశేఖర్ వర్మ (పంతులు) ఆధ్వర్యంలో, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ అమ్మవారి ప్రతిష్ఠాపన ఘనంగా సాగింది. ఆలయ ప్రాంగణం వేదఘోషాలతో మారుమ్రోగింది. స్వామీజీ ఆధ్యాత్మిక ప్రవచనం వినేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తి, శ్రద్ధలతో నిండిన ఈ వేడుకలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకుడు కోరిపల్లి రాం కిషన్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర గౌడ్ సంఘం అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్, మాజీ ఎంపీపీ అట్ల మహిపాల్ రెడ్డి, దశరథ్ రాజేశ్వర్, ఐర నారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ సుజాత నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌడ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ, "ఈ మహోత్సవం భక్తులలో



ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది. అమ్మవారి ఆశీర్వాదంతో ప్రతి భక్తుని జీవితం శుభముగా, సాఫల్యముగా సాగాలని కోరుకుంటున్నాం" అన్నారు. అమ్మవారి ప్రతిష్ఠాపన అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, వేలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు. సారంగాపూర్ అంతటా ఆధ్యాత్మిక వాతావరణం, భక్తి స్ఫూర్తి పరచుకుందని ఈ వేడుకలు రేణుక ఎల్లమ్మ భక్తులకు చిరస్మరణీయంగా నిలిచాయని అన్నారు.

## కాంగ్రెస్ నాయకుల పై భౌతిక దాడులకు పాల్పడడం సిగ్గు చేటు

**జిల్లా ఆదివాసి కాంగ్రెస్ కమిటీ చైర్మన్ సెడ్మకీ ఆనంద్ రావు**

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 13, (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ నాయకులపై భౌతిక దాడులకు పాల్పడుతున్న ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ ఖబర్దార్ అని ఆదిలాబాద్ జిల్లా ఆది వాసీ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ సె డ్మకి ఆనంద్ రావు హెచ్చరిం చారు. బుదవారం బోథ్ ని యోజకవర్గ కేంద్రంలో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి ఆర్థిక సహాయం చెక్కుల పంపిణీ కార్యక్ర మంలో స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అనిల్ జా దవ్ ప్రోటోకాల్ పాటించడం లేదని, కాంగ్రెస్ నాయకులు స్థా నిక ఎమ్మార్వో ను ఎమ్మెల్యేను నిలదీయడంతో ఎమ్మెల్యేనే స్వ యంగా కాంగ్రెస్ నాయకులపై భౌతిక దాడులు చేయడం సిగ్గు చేటని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రె స్ కమిటీ ఆదివాసి విభాగం చైర్మన్ సేడ్మకి ఆనందరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్,బోథ్ ఆత్మ కమిటీ చైర్మన్ లకు ప్రో టోకాల్ ఉన్న స్థానిక ఎమ్మెల్యే ప్రోటోకాల్ ను పాటించక పోవ డం సిగ్గుచేటని, ప్రోటోకాల్ ఎం దుకు పాటించడం లేదని ఎ మ్మెల్యేని అధికారుల సమక్షం లో నిలదీయడంతో, నిలదీసిన కాంగ్రెస్ పార్టీ నాయకులపై భౌ తిక దాడులకు పాల్పడడం మంచిది కాదని, ఒకవేళ కాంగ్రె స్ పార్టీ నాయకులు భౌతిక దా డులకు పాల్పడితే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే నియోజకవర్గం లో ఎక్కడ తిరగలేడని జిల్లా కాంగ్రెస్ ఆదివాసి చైర్మన్ సేడ్మ కి.ఆనందరావు హెచ్చరించా రు. భౌతిక దాడులకు పాల్పడి న ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకు లకు తక్షణమే క్షమాపణ చె ప్పాలని, లేదంటే దాని పరిణా మాలు తీవ్రంగా ఉంటాయని సెడ్మకి ఆనందరావు, హెచ్చరిం చారు.స్థానిక అధికారులు ప్రో టోకాల్ పాటించక పోతే ము ఖ్యమంత్రి, జిల్లా ఇంచార్జ్ మం త్రి కి వారిపై పిర్యాదు చేస్తాం అని తెలిపారు





# వణికిస్తున్న చలి..

హైదరాబాద్: రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరిగిపోతున్నది. రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోతుండటంతో చలిలో ప్రజలు వణికిపోతున్నారు. ఏజెన్సీ గ్రామాల్లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. గురువారం ఉదయం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో రాష్ట్రంలోనే అత్యంత కనిష్ఠంగా 7.1 డిగ్రీలుగా నమోదయింది. ఇక తిర్యాణిలో 8.2 డిగ్రీలు నమోదయింది. దీంతో ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉదయం 8 గంటలు దాటినప్పటికీ చలి తీవ్రత తగ్గకపోవడంతో స్కూళ్లు, కార్యాలయాలు, రోజువారీ పనుల నిమిత్తం బయటకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. ఇక హైదరాబాద్‌లో అతితక్కువగా హెచ్‌సీయూలో 11.8 డిగ్రీలు రికార్డయింది. రాజేంద్రనగర్‌లో 12.9, మారేడుపల్లిలో 13.6 డిగ్రీల రికార్డయింది. ఉదయం 6 గంటల సమయంలో నగర శివార్లలోని ఇబ్రహీంపట్నంలో 11.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా, మరో నాలుగు ఐదు రోజుల్లో చలి తీవ్రత మరింత పరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ హెచ్చరించింది. ఈ మేరకు డీహెచ్ రవీందర్‌నాయక్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్లు, సీజనల్ ఫ్లూ పెరిగే అవకాశం ఉండటంతో అలర్ట్‌గా ఉండాలని సూచించారు. జ్వరం, దగ్గు, గొంతు తడి ఆరిపోవడం, నొప్పులు ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని తెలిపారు. గర్భిణులు, ఐదేండ్లలోపు చిన్నారులు, వృద్ధుల్లో సీజనల్ ఫ్లూ లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని దవాఖానలను సందర్శించాలని కోరారు. అధిక జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటే తక్షణమే దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందాలని సూచించారు.

## పల్లె పల్లెనా తెలంగాణ ముదిరాజ్ జెండా ఎగరావేయాలి

**సారంగాపూర్, నవంబర్ 13, ప్రజా జ్యోతి:** మండలంలోని అన్ని గ్రామాల్లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ గారి



ఆదేశాల మేరకు నవంబర్ 21న తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవం 11వ వార్షికోత్సవం, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామంలో ముదిరాజుల జెండా పండుగ కార్యక్రమాన్ని నిర్వహించాలని కరపత్రాలు పోస్టర్లు విడుదల చేసి పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు యాటకరి సాయన్న, జిల్లా నాయకులు పాతర్ల హరీష్, సారంగాపూర్ మండల అధ్యక్షులు బోండ్ల రమేష్, ముదిరాజ్ నాయకులు దొడ నర్సయ్య,దొడ భోజన్న, దొడ అనిల్, దొడ దినేష్,సైదు నారాయణ, సైదు సాగర్, ముదిరాజ్ సోదరులు పాల్గొన్నారు.